## నమోదు పత్రం

| | |
|---|---|
| పేరు | : ........................... |
| హోదా | : ........................... |
| కళాశాల/విశ్వవిద్యాలయం | : ........................... |
| పూర్తి చిరునామా | : ........................... |
| | ........................... |
| | ........................... |
| సంచారవాణి | : ........................... |
| ఇ.మెయిల్ | : ........................... |
| వ్యాస శీర్షిక | : ........................... |

పూర్తిచేసిన నమోదు పత్రాన్ని వ్యాసంతోపాటు teluguclassicalcentre@gmail.com నకు 25-01-2023 లోపుగా పంపాలి.

### సమాచారం కొరకు

| | |
|---|---|
| డా॥ టి. సత్యనారాయణ | సెల్ : 9290630752 |
| డా॥ పి.వి.బి. సంజీవరావు | సెల్ : 9849579579 |
| డా॥ రవిబాబు | సెల్ : 9494398884 |
| డా॥ బి.ఉమేష్ | సెల్ : 9494815854 |
| ప్రొ॥ ఎం. సంపత్‌కుమార్ | సెల్ : 9444075128 |
| ప్రొ॥ సి.వి. శివరామకృష్ణ | సెల్ : 9986728330 |

గమనిక :

సదస్సునకు అతిథులుగా హాజరయ్యే ఆచార్యులకు సెకెండ్ ఏ.సి. ట్రైన్ ఛార్జీలు ఇవ్వబడును. ఎంపికైన పత్ర రచయితలకు నిబంధనలు అనుసరించి Second Sleeper Train ఛార్జీలు ఇవ్వబడును. టిక్కెట్లు తప్పనిసరిగా సమర్పించవలసి ఉంటుంది. వీటితోపాటు అకౌంట్ నెంబరు, ఐఎఫ్ఎస్‌సితో కూడిన సమాచార పత్రం తప్పకుండా ఇవ్వవలసి ఉంటుంది. ఛార్జీలను భారతీయ భాషా సంస్థ ఎఫ్.ఎం.ఎస్. ద్వారా ఇవ్వబడును. వ్యాసపత్రాన్ని తప్పనిసరిగా సమర్పించవలెను.

### సదస్సు ప్రధాన కార్యనిర్వహణ మండలి

ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,

డా॥ శైలేంద్ర మోహన్
డైరెక్టర్, భారతీయ భాషా సంస్థ, మైసూర్,

ఆచార్య సి.వి. శివరామకృష్ణ,
డిప్యూటీ డైరెక్టర్, భారతీయ భాషా సంస్థ, మైసూర్

ఆచార్య మాడభూషి సంపత్ కుమార్
సంచాలకులు, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు

ఆచార్య తుపాకుల అశోక్
రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,

ఆచార్య ఎస్. టేకి
ప్రిన్సిపాల్, ఆర్ట్స్ & కామర్స్ కళాశాల,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

### సదస్సు కార్యనిర్వహణ మండలి

డా॥ తరపట్ల సత్యనారాయణ
కన్వీనర్ & సహాయాచార్యులు తెలుగుశాఖ

డా॥ పి.వి.బి. సంజీవరావు
తెలుగుశాఖాధ్యక్షులు, ఎస్‌కెవిటి కళాశాల

డా॥ కె.వి.ఎన్.డి.వి. ప్రసాద్
సహాయాచార్యులు, తెలుగుశాఖ,

డా॥ టి. వాసు
సహాయాచార్యులు, తెలుగుశాఖ,

డా॥ జి. ఎలీషా బాబు
సహాయాచార్యులు, విద్యాశాఖ

డా॥ పి. లక్ష్మీనారాయణ
సహాయాచార్యులు, ఆర్థికశాఖ,

డా॥ ఎన్. రాజశేఖర్
సహాయాచార్యులు, రాజనీతిశాస్త్ర శాఖ

డా॥ ఆర్. జానకిరావ్
సహాయాచార్యులు, సోషల్‌వర్క్ విభాగం

డా॥ డి.ఎస్.ఆర్.ఎస్. ప్రకాష్
సహాయాచార్యులు, బయో టెక్నాలజి విభాగం.

# ఆహ్వానం

**ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు**
**భారతీయ భాషా సంస్థ, మైసూర్**
(విద్యామంత్రిత్వశాఖ, ఉన్నత విద్యాశాఖ, భారత ప్రభుత్వం)
మరియు
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.**

సంయుక్తంగా నిర్వహిస్తున్న

## మూడు రోజుల జాతీయ సదస్సు

**అంశం :**
**ప్రాచీన తెలుగు సాహిత్యం :**
**చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలు**

**తేదీలు :**
**2,3,4 ఫిబ్రవరి 2023**

**వేదిక :**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సెమినార్ హాల్, రాజమహేంద్రవరం.**

సదస్సు సంచాలకులు
**ఆచార్య మాడభూషి సంపత్ కుమార్**
**ఆచార్య సి.వి. శివరామకృష్ణ**

కన్వీనర్
**డా॥ తరపట్ల సత్యనారాయణ**

గౌరవనీయులైన ఆచార్య, అధ్యాపక, పరిశోధక, సాహితీ మిత్రులకు అభినందనలు తెలియజేస్తూ జాతీయ సదస్సుకు ఆహ్వానం పలుకుతున్నాం.

మన తెలుగు సాహిత్యానికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.శ. 1వ శతాబ్దినాటికే తెలుగు వాఙ్మయం కనిపిస్తుంది. ప్రాకృత భాషలో హాలుడు రాసిన గాథాసప్తశతిలో ఎన్నో తెలుగుమాటలు కనిపిస్తున్నాయి. అమరావతి స్థూపంలో కనిపించిన "నాగబు" శబ్దం దగ్గర నుండి శాతవాహనులు, ఇక్ష్వాకులు మొదలైన వారు వేసిన శాసనాల్లో తెలుగు వారి పేర్లు, ఊరి పేర్లు ఇలా ఎన్నో మనకు చారిత్రక ఆధారాలుగా కనిపిస్తున్నాయి. అవి మన ప్రాచీనతకు ఆనవాళ్ళు. రేనాటి చోళులు, తూర్పు చాళుక్యులు వేసిన తెలుగు శాసనాలు, ఎనిమిదో శతాబ్దం వరకు గల శాసనాలను పరిశీలిస్తే తెలుగులో గద్యరచనతో పాటు అక్కడక్కడ గేయ లక్షణాలుగల వచనం కూడా కనిపిస్తుంది. విజయాదిత్యుని కాలం నాటి శాసనాలు, పండరంగని అద్దంకి శాసనం, గుణగ విజయాదిత్యుని కాలం నాటి శాసనం, కందుకూరి శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనం, మిరియాల కామశాని గూడూరు శాసనం మొ॥ పరిశీలిస్తే ఛందోబద్ధమైన పద్యరచనతో పాటు మధ్యాక్కరలు, చంపకమాలలు, ఉత్పలమాలలతో కూడిన చంపూ పద్ధతిలో ఉన్న రచనలు నన్నయకు ముందే కనిపిస్తాయి. నన్నయనుంచి తెలుగులో పరిపుష్టమైన కావ్యరచన కనిపిస్తోంది. మన కావ్యాలు, వాటి వైశిష్ట్యం, మన భాష, దాని విశిష్టత, మన సంస్కృతి, దానిప్రాధాన్యతను పరిశీలించి నేటి తరానికి తెలియజేసే ఉద్దేశ్యంతో ఏర్పడిందే ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం. ఆ దిశలో మరో ముందడుగే ఈ **"ప్రాచీన సాహిత్యం : చారిత్రక, సాంస్కృతిక, సామాజిక దృక్పథం"** అన్న మూడు రోజుల జాతీయ సదస్సు.

నన్నయకు ముందు ఉన్నటువంటి కవులయిన శ్రీపతి పండితుడు, అయ్యనభట్టు, చేతనభట్టు, గజాంకుశుడు, పద్మకవి, సర్వదేవుడు మొదలైన వారి రచనలను వారి విశిష్టతను పునర్మూల్యాంకనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నన్నయ నుండి దక్షిణాంధ్రయుగం వరకు వచ్చిన ప్రాచీన తెలుగు సాహిత్యంలో, వివిధ ప్రక్రియల్లో, చారిత్రక, సాంస్కృతిక, సామాజిక అంశాలను పరిశీలించి పరిశోధనాంశాలుగా స్వీకరించి నేటి తరానికి వాటి ప్రాశస్త్యాన్ని, ప్రాముఖ్యాన్ని వివరించే ప్రయత్నమే ఈ సదస్సు ముఖ్యోద్దేశం.

**కొన్ని అంశాలు :**

1) నన్నయకు పూర్వపు కవుల రచనలు, శాసనాలు భాషా శైలి – చారిత్రక – సాంస్కృతిక, సామాజిక – దృక్పథం
2) నన్నయ, తిక్కన, ఎఱ్ఱన రచనలు – సమకాలీకుల రచనలు – చారిత్రక – సాంస్కృతిక, సామాజిక దృక్పథం
3) శైవ కవుల రచనలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
4) శ్రీనాథ, పోతనాది కవులు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
5) ప్రబంధ కవుల రచనలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
6) భాస్కర, రంగనాథ, మొల్ల రామాయణాలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
7) శతక కవుల రచనలు – చారిత్రక, సాంస్కృతిక, సామాజిక దృక్పథం
8) అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు -పద సాహిత్యం,- చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం.
9) ఛందో ఆలంకారిక లక్షణ వ్యాకరణ గ్రంథాలు – భాషా సాహిత్య, చారిత్రక దృక్పథం
10) యక్ష గానాలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
11) నాయకరాజుల సాహిత్య సేవ – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
12) తాళపత్ర గ్రంథాలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
13) తెలుగు కవయిత్రుల రచనలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
14) జానపద విజ్ఞానం – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం
15) గ్రామనామాలు – చారిత్రక, సామాజిక, సాంస్కృతిక దృక్పథం

పైన పేర్కొన్న అంశాలతోపాటు మీకు తోచిన ఇతర అంశాలను, ఇతర కవుల కావ్యాలను ఎన్నుకొని పరిశోధనాత్మక వ్యాసాలను పంపించవలసినదిగా ఆహ్వానిస్తున్నాం.

**సూచనలు :**

వ్యాసం 5,6 పేజీలకు మించి ఉండకూడదు. పరిశోధన పద్ధతులను పాటించి రాసిన ప్రామాణికతగల వ్యాసాలను మాత్రమే ప్రచురణకు స్వీకరిస్తాం. ప్రవేశిక, ముఖ్యోద్దేశం, విషయ ప్రాధాన్యత, ముగింపు, ఆధార గ్రంథాలు ఉండాలి. వ్యాసాలు కట్ & పేస్ట్ పద్ధతి కాకుండా పరిశోధనాత్మకంగా, ప్రయోజనాత్మకంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా ఉండాలి. వ్యాసాలను అను 7, పిడిఎఫ్ & పేజ్‌మేకర్ ఓపెన్ ఫైల్ / Unicode Fonts లో teluguclassicalcentre@gmail.com కు 25-01-2023 లోపుగా పంపాలి.

* * *